ఉర్దూ పాఠశాలలో జెవివి వేసవి వినోదం

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని ఆర్‌కె నగర్‌లో ఉన్న ఉర్దూ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం వేసవి వినోదం కార్యక్రమం నిర్వహించారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.బాలబయన్న నిర్వహించిన వినోదం- విజ్ఞానం -వికాసం కార్యక్రమంలో సైన్స్ మ్యాజిక్స్ చేసి, పిల్లల చేత చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాజిక్కు అందులోనే లాజిక్కును బట్టబయలు చేస్తూ సమాజంలో కొంతమంది మోసగాళ్లు చేసే ఈ కట్టు విద్య అసలు కనికట్టే కాదని అది ఒక మ్యాజిక్ అని తెలిపారు. దాని వెనక ఒక లాజిక్ ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ఒక ఉంగరాన్ని రెండు ఉంగరాలు, ఒక గొలుసును రెండు గొలుసులుగా సృష్టిస్తామని నమ్మించి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. అలాగే కొంతమంది భూత వైద్యులు అరచేతిలో కర్పూరం వెలిగించి తమకు మహత్యం ఉందని చెప్పుకుంటున్నారని కాలక పోవడానికి కారణం సైన్స్ అని చెప్పారు. అరచేతిలో కర్పూరం వెలిగించుకుని పిల్లల చేత కూడా వెలిగించారు.

మహానాడు ప్రాంగణంలో అశేష జనవాహిని, జాతీయ అధ్యక్షునిగా ప్రమాణం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అదే.. మహాజోరు!

కడప నగర శివారులోని పబ్బాపురం సమీపంలో నిర్వహించిన మహానాడు జోరు అప్రతిహతంగా కొనసాగింది. నగరంలోని జాతీయ, జిల్లా రహదారులు మొదలుకుని బ్రిడ్జిలు, కూడళ్ల వరకు ఎక్కడ చూసినా పసుపు జెండాల రెపరెపలాడాయి. మహానాడు మూడ్రోజుల కార్యక్రమంలో భాగంగా రెండవరోజు బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప కులు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజకీయ నాయకులు ఎన్‌టిఆర్ స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కళాకారుల పాటలు, బాలబాలికల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువకుల కేరింతలు, మహిళలు పసుపు దుస్తులు ధరించి ఉల్లాసంగా కదిలివచ్చారు. అనంతరం మహానాడులో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీకి సంబంధించిన ఆరు సూత్రాల ప్రకటన, ఆమోదం, తర్వాత పార్టీ అధ్యక్షుని నోటిఫికేషన్ విడుదల, ఎన్నిక, ప్రమాణం, ప్రసంగంతో ముగియనుంది. ఎన్‌టిఆర్ జయంతి అనంతరం జాతీయ అధ్యక్షుని ఎన్నిక, నూతన అధ్యక్షుని ప్రసంగాలతో ఉత్సాహపూరితంగా టిడిపి 44వ మహానాడు రెండవ రోజు కార్యక్రమం సాగింది. గురువారం మహానాడు ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని అట్టహాసంగా జరగనుంది.

ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి
ఆకట్టుకున్న నాయకుల ప్రసంగాలు
నేడు భారీ బహిరంగసభ

మహానాడులో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/కడప/కడప అర్బన్

కడప నగర శివారులోని పబ్బాపురం సమీపంలో టిడిపి 44వ మహానాడు మూడ్రోజుల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించింది. జయంతి వేడుకలతో మొదలుకుని పార్టీ సంస్థాగత నిర్మాణం, గురువారం మధ్యాహ్నం అనంతరం ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించింది. టిడిపి జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, ఎపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బక్కెన నరసింహులతోపాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఆరు సూత్రాల ప్రశ్నావళిని ప్రతిపాదించి ఆమోదం లభించింది. రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో పసుపు దండును తలపించింది.

పసుపుతోరణాలతో సర్వాంగసుందరం

కడప పసుపుతోరణాలతో నూతనశోభను సంతరించుకుంది. నగరంలోని జాతీయ, రాష్ట్ర, పట్టణ రహదారులు, బ్రిడ్జిల, ఫ్లైఓవర్ బ్రిడ్జిల పొడువునా పసుపుజెండాల రెపరెపలతో కళకళలాడుతోంది. ఆర్టీసీ, పాతబస్టాండ్ల నుంచి కోటిరెడ్డి సర్కిల్, సెవెన్‌రోడ్స్, జిల్లా పరి షత్ కూడళ్లు, బాలాజీనగర్ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి, రాయచోటికి వెళ్లే ఔటర్‌రింగు రోడ్డు మీదుగా మహానాడు ప్రాగణం వరకు పసుపు జెండాల రెపరెపలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, పసుపు తోరణాల మధ్య మహానాడు సంబరం అంబరాన్ని అంటింది. పాటల ప్రదర్శ నలు, మహిళల నృత్య ప్రదర్శనలతో ఆబాలగోపాలాన్ని అలరించాయి.

ఆకట్టుకున్న ప్రసంగాలు

టిడిపి రాష్ట్ర మహానాడు రెండవరోజు కార్యక్రమానికి ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షత వహించారు. అనంతరం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్ర బాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు, నర్సిరెడ్డి కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ సహా పలువురు నాయకులు, మహిళలు ఉత్సాహపూరితంగా పాల్గొని ప్రసంగించారు. టిడిపి నూతన అధ్యక్షుని ఎన్నికైన అనంతరం నూతన అధ్యక్ష హోదాలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగించడంతో ముగిసింది.

చిరుజల్లుల దరహాసం

మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలకు చిరుజల్లులు సాగతం పలికాయి.

10 రోజుల్లో 'ఉక్కు' పనులు
గండికోటను అద్భుతంగా అభివృద్ధి చేస్తాం
- టిడిపి రాష్ట్ర మహానాడులో చంద్రబాబునాయుడు వెల్లడి

రాబోయే 10 రోజుల్లో కడప ఉక్కు పరిశ్రమ పనులను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర మహానాడు రెండవరోజు సాయంత్రం టిడిపి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ప్రసంగించారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటును రెండు దశల్లో రూ.తొమ్మిది వేల కోట్లతో పనులు చేపడతామన్నారు. ఫేజ్-1 దశలో రూ.4,500 కోట్లు, ఫేజ్-2 దశలో రూ.4,500 కోట్లతో పనులు పూర్తి చేసి, తానే ప్రారంభిస్తానని తెలిపారు. ఫలితంగా మూడు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గండికోట పర్యాటక కేంద్రాన్ని అద్భుతంగా అభివృద్ధి పరుస్తామన్నారు. శ్రీకృష్ణదేవ రాయుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు ప్రారంభించామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఏప్రాజెక్టుకు ఇంతటి కేటాయింపులు, ప్రాధాన్యత ఇవ్వలేదని పేర్కొన్నారు. రూ.3,600 కోట్లతో బద్వేల్-నెల్లూరు కృష్ణపట్నం వరకు నాలుగు వరుసల జాతీయ రహదారిని నిర్మిస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులను అభివృద్ధి పరుస్తామని తెలిపారు.

మూడ్రోజులుగా సాయంత్రం పూట సన్నని జల్లులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యం తెలిసిందే. మహానాడు తొలిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లని వాతావరణంతో ఆహ్లాదాన్ని కలిగించింది. రెండవ రోజు మధ్యాహ్నం తరం రెండు దఫాలుగా చిరుజల్లులు కురవడం ఆందోళన కలిగించింది. చిరుజల్లులకే పరిమితం కావడంతో ఎటువంటి ఆటం కమూ లేకుండా సాగిపోయింది.

తండ్రి చంద్రబాబు ఆశీర్వాదం పొందుతున్న నారాలోకేష్

చంద్రబాబును సన్మానిస్తున్న మంత్రులు, నాయకులు

అభివృద్ధి ప్రస్తావన లేదు
- కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న వై.ఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడుతారేమో అని ప్రజలు ఎంతో ఆశగా చూశారని ముఖ్యంగా వైసిపి అధినేత వై.ఎస్. జగన్‌ను నిందించడమే తప్ప, రాయలసీమ అభి వృద్ధిపై ఏమి మాట్లా డలేదని కడప ఎంపీ వై.ఎస్. అవి నాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాకరాప ురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మూడు రోజుల పాటు మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహి స్తున్నారని, అందులో ముఖ్యమంత్రి రాయల సీమలో పరిశ్రమలు,అభివృద్ధి గురించి మాట్లాడ తారని ప్రజలు వేచి చూశారని, కానీ ఏమి మాట్లాడకపోవడం దుర్మార్గమని తెలిపారు. రూ. 100 కోట్లు ఖర్చుపెట్టి భారీ సెట్టింగ్‌లు ఏర్పాటు చేసి కేవలం జగన్మోహన్ రెడ్డిని తిట్టేందుకే మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ఎన్నికలలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఏడు స్థానాలు సాధించిందని రాబోయే ఎన్నికలలో కష్టపడి పది స్థానాలు సంపాదిస్తానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమన్నారు. సూపర్ సిక్స్‌లు, దొంగ హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసగించిందన్నారు. ఉచిత బస్సు, రైతు భరోసా, 50 సంవత్సరాలకే పింఛను, ఫీజు రీయింబర్స్‌మెంట్, తల్లికి వందనం ఇలా ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు. ఈసారి ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని ఆయన జోస్యం చెప్పారు పులివెందులలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహానాడు సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహాల చుట్టూ జెండాలు, తోరణాలు కట్టారని, వాటిని తొలగించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైసిపి నాయకులతో కలిసి అటు పోలీసులకు, కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసినా తొలగించకపోవడంతో వైసిపి నాయకులు, ప్రజలు కలిసి రాజశేఖర్ రెడ్డి చుట్టూ విగ్రహం చుట్టూ ఉన్న తోరణాలను తొలగించారు తప్ప వాటిని తొక్క లేదని ఆయన స్పష్టం చేశారు. అనవసరంగా రెచ్చగొట్టేందుకు తెలుగుదేశం నాయకులు పన్నాగం పన్నారన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల వైసిపి మండల కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్ నాయకులు బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, విశ్వనాథరెడ్డి, బాబు రెడ్డి ,పద్మనాభ రెడ్డి, మారుతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడల్ డిఎస్‌సికి అపూర్వ స్పందన

ప్రజాశక్తి - కడప అర్బన్

డివైఎఫ్‌ఐ నిర్వహించిన మోడల్ మెగా డిఎస్‌సికి అపూర్వ స్పందన లభించిందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాలలో మోడల్ డిఎస్‌సి పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మోడల్ డిఎస్‌సి విజయవంతమైందని పేర్కొన్నారు. డివైఎఫ్‌ఐ, నిరుద్యోగులు కలిసి అనేక పోరాటాల సాధనతోనే డిఎస్‌సి నోటిఫికేషన్ సాధించామని అన్నారు. భవిష్యత్‌లో నిరుద్యోగుల పక్షాన నిరంతర పోరాటాలు సాగిస్తామన్నారు. అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంగా పోరాడు తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పోరాటంలో నిరుద్యోగ అభ్యర్థులు కలసి రావాలని పిలుపునిచ్చారు. సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ పరీక్ష ప్రతి ఒక్క అభ్యర్థికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రశ్నాపత్రం పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తయారు చేసిందన్నారు. భవిష్యత్‌లో బాగా చదివి ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్, డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యకులు రెబ్బా నర్సింహులు, నగర కార్యదర్శి విజయ్, యుటిఎఫ్ నాయకులు గోపి, ప్రకాష్, జయశంకర్ రెడ్డి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డిఎస్‌సి మోడల్ పరీక్ష జమ్మల మడుగులో విజయవంతంగా నిర్వహి ంచామని డివైఎఫ్‌ఐ జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు ఎల్లయ్య ఉపాధ్యక్షులు సుబహాన్ తెలిపారు. ఎస్‌పి డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించామన్నారు. ఈ ప్రశ్నాపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల శివ నారాయణ, సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ నాగేశ్వర్ రెడ్డి, సురేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేంద్ర విడుదల చేశారు. **బద్వేలు :** డిఎస్‌సి అభ్యర్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించడంతోపాటు, భయాన్ని పోగొ ట్టేందుకు మోడల్ పరీక్ష ఎంతగానో ఉపయోగ పడుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. డివైఎఫ్ బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలులోని గౌతమ్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్క రించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర, డివైఎఫ్‌ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్ షరీఫ్ ఎస్.కె.ఆదిల్ పట్టణ, ఉపాధ్యక్షులు ఎస్.ప్రవీణ్ కుమార్, సి.సుధాకర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** డిఎస్‌సి మోడల్ పరీక్ష ప్రొద్దుటూరులో విజయవంతంగా నిర్వహించామని డివైఎఫ్‌ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ కుమార్ విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక సృజన్ కోచింగ్ సెంటర్‌లో నిర్వహించారు. ప్రశ్నా పత్రాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సుజన్ కోచింగ్ సెంటర్ అధినేత సృజన్ విడుదల చేశారు భవిష్యత్తులో కూడా నిరుద్యోగ సమస్యల కోసం పోరాటాలు సాగిస్తామని అందులో నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయాలని డివైఎఫ్‌ఐ నాయకులు పిలుపునిచ్చారు.

బదిలీల్లో తప్పిదాలను సవరించాలి : యుటిఎఫ్

డిఇఒకు వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బదిలీలు ఒక ప్రహసనం లాగా మారాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం డిఇఒ షేక్. షంషుద్దీన్‌ను కలిసి బదిలీలకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో జరిగిన తప్పిదాలను సవరిం చాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్ పాయింట్లు, పాత, కొత్త స్టేషన్ల పాయింట్లు నమోదు చేసుకోవడంలో ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా కేటాయింపు చేస్తున్నారని చెప్పారు. రెండు డిఎస్‌సిల ద్వారా నియామకం పొందిన ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చోటు చేసుకుంటుందని పేర్కొన్నారు. దానిని పూర్తిగా సవరించాలని కోరారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకు వచ్చి ఇచ్చిన షెడ్యూల్ కన్నా ముందే బదిలీల అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయించారని అయితే అప్లికేషన్లలో దొర్లిన తప్పిదాలను సవరించడంలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెందారని తెలిపారు. బదిలీలలో ఏవైనా తప్పిదాలు జరిగితే వాటిని ఆన్‌లైన్ గ్రీవెన్స్ ద్వారా పరిష్కారం చేస్తామని తెలిపి హడావిడిగా ఎంఇఒ లాగిన్, డిఇఒ లాగిన్ లోను తప్పిదాలను సవరించకుండా వెంట వెంటనే అప్లికేషన్లు సబ్మిట్ చేయడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆన్‌లైన్ ఫిర్యాదు కోసం ఉపాధ్యాయులు నెట్ సెంటర్లలో గంటల కొద్ది వేచి ఉన్న అవి పని చేయడం లేదని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌తో సంబంధం లేకుండా డిఇఒ కార్యాలయంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేసి బదిలీలలో జరిగిన తప్పి దాలను వెంటనే సవరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయుల పోస్టుల కేటాయింపులోను రోజుకొక మార్గదర్శకాలతో గందరగోళం సృష్టించడం సబబు కాదన్నారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు భాషా ఉపాధ్యాయులందరికీ వెంటనే ప్రమోషన్లు కల్పించి వారికి శాశ్వత స్థానాలు కేటాయించాలని కోరారు. కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహమ్మద్, కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, ప్రకాష్ బాబు, గురు మోహన్,మహబూబ్ బాషా, గణేష్ బాబు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తెలుగు జాతికి వెలుగు సురవరం ప్రతాపరెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్ : తెలుగు భాషా సాహిత్య, సాంస్కృతిక పునరుజ్జీవనానికి అహర్నిశలు కృషిచేసిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు జాతికి వెలుగని కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి అన్నారు. బుధవారం కడప రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ సురవరం హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ్యులుగా ఉండి అన్ని రంగాల్లో ఆంధ్రులు అగ్రగాములుగా ఉండాలని తపించారని పేర్కొన్నారు.

టవర్ ఎక్కిన టిడిపి మహిళా కార్యకర్త

సెల్ టవర్ ఎక్కిన చిప్పగిరి మీనాక్షి

ప్రజాశక్తి- కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త చిప్పగిరి మీనాక్షి పార్టీ లోని కొంతమంది నాయకులు కార్యకర్తలను విస్మరిస్తున్నారని ఆవేదనతో సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకు తమ ఆవేదనను విన్నవించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ తాను గతంలో కడప నగర టిడిపి మహిళా అధ్యక్షురాలిగా పని చేశానని చెప్పారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ మీద, చంద్రబాబు, లోకేష్ మీద నమ్మకంతో, ప్రేమతో ఇన్నాళ్లు కొనసాగుతూ వస్తున్నానని చెప్పారు. 20 ఏళ్లుగా పార్టీ పిలుపునిస్తే ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లకు సొంత ఖర్చులతో జనాలను తీసుకెళ్లి పాల్గొని అనేక పోలీసు, కోర్ట్ కేసులను ఎదుర్కొంటూ ఆర్థికంగా చితికి పోయానని ఆవేదన వ్యక్త చేశారు. 2024లో టిడిపి కడప ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మాధవి ముందు నుంచి పార్టీలో చురుకుగా పనిచేసినటువంటి వందలాది కార్యకర్తలను పట్టించుకోకుండా, ఎటువంటి పదవులు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. పైగా దళిత వర్గాలను పార్టీకి దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తమ గోడు పై స్థాయి నాయకులకు చెప్పుకుందామని ఎన్నో ప్రయత్నాలు చేసినా ఆమె కోటరీ చంద్రబాబు, లోకేష్ దగ్గరకు వెళ్లకుండా కట్టడి చేస్తున్నారని చెప్పారు. తాను ఆర్థికంగా చితికి పోయినా బాధపడలేదని, ఆత్మ గౌరవాన్ని హరిస్తుంటే తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని తన లాంటి సీనియన్ కార్యకర్తల గోడు మీకు తెలియజేయాలని ఈ ప్రయత్నం చేశానని చెప్పారు. సుమారు రెండు గంటల అనంతరం వన్‌టౌన్ పోలీసులు, ఫైర్, రెవెన్యూ సిబ్బంది సాయంతో ఆమెను క్షేమంగా కిందికి దించారు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో రిమ్స్‌కు తరలించారు.

సామాజిక సేవకు రూ.150 కోట్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

'వరల్డ్ హంగర్ డే' సందర్భంగా భారత్, జాంబియా దేశాల్లో రోజూ 70 వేల భోజనాలు పంపిణీ చేయాలని నిర్ణయించిందని మలబార్ గోల్డ్ షోరూం హెడ్ సత్యన్ పేర్కొన్నారు. బుధవారం మలబార్ 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకంలో భాగంగా 2025-26 సంవత్సరంలో మొత్తం 2.50 కోట్ల భోజనాలు ఉచితంగా అందించాలని నిర్ణయించారని పేర్కొన్నారు. 'హంగర్ ఫ్రీ వరల్డ్' పథకం ప్రారంభించినప్పటి నుంచి 3 ఏళ్లలో 2.5 కోట్ల భోజనాలు నిరుపేదలకు అందించారని తెలిపారు. తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్‌లో 60 శాతం నిధులను, నిరుపేదల ఆకలి తీర్చడం, పేదరికాన్ని నిర్మూలించడానికి మలబార్ గ్రూప్ కేటాయిస్తుందని చెప్పారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూపు నిబద్ధతను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. మలబార్ గ్రూప్ తమ సి.ఎస్.ఆర్ కార్యక్రమాల కోసం 2025-26 సంవత్సరానికి రూ.150 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆకలి తీర్చడం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని చెప్పారు.

రిమ్స్‌లో అన్నదానం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఖాన్ కా రిష్తా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డో రోటి క్యాంపెయిన్ సందర్భంగా కడప రిమ్స్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం కడప నగరానికి చెందిన ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రిలో ఖాన్ కా రిష్తా చైర్మన్ యం.తారిక్ అలీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్లిం సమైక్యా వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా హైదరాబాద్‌లో అజర్ రోజూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారని పేర్కొన్నారు. సంస్థ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కడప రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ,సంస్థ సెక్రటరీ గౌస్, సభ్యులు మౌలా అలీ సయ్యద్,నిసార్, ఖలీల్, సమీవులా పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్యను సన్మానిస్తున్న దంపేట్ల సోదరులు

బిసిల అభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బిసిల అభివృద్ధికి కృషి చేస్తానని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దంపేట్ల శివనారాయణ తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తనను జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. బుధవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో జరిగిన బిసి ఆత్మీయ సమ్మేళనంలో తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో జాతీయ బిసి సంఘం తీసుకొనే నిర్ణయాల్లో చురుకుగా పాల్గొని సంఘాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్తానన్నారు. తనను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ కృష్ణయ్యను దంపెట్ల సోదరులు శివనారాయణ, శ్రీనివాసులు సన్మానించారు.

మాట్లాడుతున్న జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

సభలు, సమావేశాల్లో తోరణాలు కట్టడం ఆనవాయితీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సభలు, సమావేశాలు జరిగే సమయంలో ఏ పార్టీ అయినా ఆ పార్టీ జెండాలు, తోరణాలు చాలా ప్రాంతాల్లో కట్టడం ఆనవాయితీ అని ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇన్‌చార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ విగ్రహాలు ఉన్న కూడళ్లల్లో కూడా మహానాడు సందర్భంగా జెండాలు, తోరణాలు కట్టారని పేర్కొన్నారు. బుధవారం టిబి రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి జెండాలు టిడిపి నాయకులు, కార్యకర్తల ఇళ్లకు కడతానని చెప్పడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దస్తగిరయ్య పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఒ కృష్ణమూర్తి

బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కృష్ణమూర్తి సూచించారు. బుధవారం మండలంలోని బిదనంచెర్లలో ఆయన ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కూలీలు తప్పకుండా ప్రీమియం చెల్లించాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కూలీల కుటుంబాలకు బీమా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఎపిఒ జయభారతి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు 'అన్నదాత సుఖీభవ'

ప్రజాశక్తి - ముద్దనూరు

అర్హులైన ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందుతుందని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా 10,046 మంది రైతులకుగానూ 9,819 మంది అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులన్నారు. మిగతా 87 మంది రైతుల వివరాలు సక్రమంగా లేకపోవడంతో పరిశీలించేందుకు తహశీల్దార్ లాగిన్‌కు పంపామన్నారు. 138 మంది రైతుల వివరాలను పరిశీలించి, వివిధ కారణాలతో తిరస్కరించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలో నిధులను మంజూరు చేసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందని ఎఒ తెలిపారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ వ్యవస్థాపకులు లక్ష్మణరావు తెలిపారు. ప్రొద్దుటూరు బాలాజీ హాస్పిటల్‌లో శస్త్రచికిత్స నిమిత్తం మౌనిక అనే మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా, మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మోరే లక్ష్మణ్‌ను సంప్రదించారు. స్పందించి ఫౌండేషన్ ఆయన సభ్యుడు అశోక్‌కుమార్‌చే రక్తాన్నిదానం చేయించారు. అశోక్‌కుమార్ ఇప్పటికి 31సార్లు రక్తదానం చేసినట్లు లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో కృపాఅగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, మైఖేల్ బాబు పాల్గొన్నారు.

రక్తదానంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

కడపలో జరుగుతున్న టిడిపి మహానాడు కార్యక్రమంలో మండల పరిధిలోని టిడిపి ముఖ్య నాయకులు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. బీసీ జిల్లా నాయకులు మేకల బాబు మాట్లాడుతూ మహానాడు సందర్భంగా ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాల్లో మైదుకూరు నియోజకవర్గం నుండి తమ వంతుగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి వైవి సుబ్బారెడ్డి, టిడిపి యువ నాయకులు మురళీమోహన్‌రెడ్డి, కొండపల్లి ఉమాకాంత్, పెరుగు కృష్ణయ్య యాదవ్ పాల్గొన్నారు.

రక్తదాన సేవా సర్టిఫికెట్ తీసుకుంటున్న మేకల బాబు

వీధుల్లో మురుగు.. ప్రజలు బేజారు

వీధుల్లో పారుతున్న మురుగు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతోంది. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేసి దోమలు లేకుండా చూడాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. కడప రోడ్డులోని పాత శ్రీచైతన్య పాఠశాల వీధిలో డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయకపోవడంతో కాలువల్లోని మురుగు నీరు రోడ్లపైకి వస్తోంది. రోడ్డుపై మురుగునీరు ప్రవహించడంతో నివాసాల మధ్య దుర్వాసన వస్తోందని, దోమలు విపరీతంగా పెరిగి పోతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు ఇళ్ల ముందర నిల్వ ఉండడంతో ఆ మురుగునీటిని తొక్కుకొంటూ ఇళ్లల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు, సర్పంచ్ స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మురుగునీటితో అవస్థలు పడుతున్నాం

కొద్ది రోజులుగా మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతోంది. పాత శ్రీచైతన్య పాఠశాల వీధిలో మురుగునీటితో చాలా అవస్థలు పడుతున్నాం. దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో పిల్లలకు జ్వరాలు సోకుతున్నాయి. అధికారులు స్పందించి మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలి.

- సలీం బాషా, వేంపల్లె

పాత శ్రీచైతన్య పాఠశాల వీధిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - చాపాడు

మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని వైద్యాధికారులు సూచించారు. మండల కేంద్రమైన చాపాడు, నక్కలదిన్నె పిహెచ్‌సిల్లో రుతుక్రమం ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మే 28న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు నెలసరి రుతుక్రమం సమయంలో వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురవుతుంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, నక్కలదిన్నె డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసు ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, సూపర్‌వైజర్ టి.ప్రసాద్ ఫార్మసీ అధికారి సుభాషిణి, స్టాఫ్‌నర్స్ శిల్ప, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతి, ఎఎన్ఎంలు సుజాత, శాంతకుమారి, అరుంధతి, ఎంఎల్‌హెచ్‌పి కీర్తి, ఆశాలు పోతులూరమ్మ, మహిళలు పాల్గొన్నారు.

ముద్దనూరు : ప్రతి రోజు స్నానం చేసి పరిశుభ్రంగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారులు శ్రీకాంత్, నాగార్జున్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీకాంత్, నాగార్జున్ ఆధ్వర్యంలో బుధవారం రుతుక్రమం-ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమంపై నర్సింగ్ విద్యార్థులు, గర్భిణులు, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. మెత్తని తవళ్లు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, సూపర్‌వైజర్ శోభా కుమారి, స్టాఫ్ నర్స్ రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పిలు ఏసుదాస్ మేరీ, సన, ఫార్మాసిస్ట్ జగదీశ్, సిబ్బంది అపర్ణ, రమాదేవి, ఇందిరమ్మ, ఆశా కార్యకర్తలు పద్మావతి, భారతి, మేరీ పాల్గొన్నారు.

వేంపల్లె : రుతు క్రమంలో మహిళలు పరిశుభ్రత పాటించాలని వైద్యులు లక్ష్మి ప్రియా, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం సూచించారు. వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలో బుధవారం రుతుక్రమంపై మహిళాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుతుక్రమం మహిళాలకు సాధారణ ప్రక్రియ అన్నారు. ప్రతి రోజూ స్నానం చేయాలని సూచించారు. నాప్కిన్స్ ప్రతి 4 నుండి 6 గంటలకు ఒకసారి మార్చు కోవాలని తెలిపారు. నెలసరి సాధారణంగా 4 నుండి 5 రోజులు ఉంటుందన్నారు. నెలసరి క్రమబద్ధం అవ్వకపోతే గైనకాలజిస్టుతో పరీక్షించుకోవాలన్నారు. విశ్రాంతి, పోషకాహారం, ఐరన్ కలిగిన ఆకుకూరలు, పండ్లు కూరగాయలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ ఫకృద్దీన్, సూపర్‌వైజంలు అరుణదేవి, అంకయ్య, సిహెచ్‌ఒ బసయ్య, ఎఫ్‌హెచ్ఎస్ కౌన్సిలర్ ప్రభావతి, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప

నందమూరి తారక రామారావు ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయం, స్ఫూర్తి దాయకమని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ హాల్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి నిర్వహిచారు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు, జిల్లా అధికారులులతో కలసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని ప్రతి ఏటా మే, 28 న ప్రభుత్వ పరంగా నిర్వహించుకోవడం, ఆ మహానుభావుని స్మరించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. నందమూరి తారక రామారావు జీవితం తెలుగు ప్రజలతో ముడిపడి ఉందన్నారు. ఆయన సినిమా యాక్టర్ గానే కాకుండా అన్ని రంగాలలో, అన్ని అంశాలలో రాణించారన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, డిసిఎంహెచ్ హిమదేవి, అగ్నిమాపక శాఖ అధికారి ధర్మారావు, మెప్మా పిడి కిరణ్, స్టెప్ సీఈవో సాయి గ్రేస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** తెలుగు ప్రజల కోసం ఒక రాజకీయ పార్టీ ఉండాలని ఎన్‌టిఆర్ తన వంతుగా తెలుగుదేశం పార్టీని స్థాపించి కొన్ని నెలలకే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని జిల్లా పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వారి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాయల్ కరీముల్లా, పెన్షనర్ సంఘం ఉపాధ్యక్షులు టి. నారాయణ, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, నాగయ్య, పుల్లయ్య, సుబ్బరాయుడు, లక్ష్మయ్య, రాముడు పాల్గొన్నారు. **ఎన్‌టిఆర్ జీవితం ఆదర్శ ప్రాయం..** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్‌టి రామారావు జీవితం ఆదర్శప్రాయమని టిడిపి సీనియర్ నాయకులు ఆలంఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు జీవితం తెలుగు ప్రజలతో ముడిపడి ఉందన్నారు. ఆయన సినిమా హీరోగా రాణిం చారన్నారు. ఆయన క్రమశిక్షణ అందరికి ఆదర్శం కావాలని అన్నారు. ఆయన విధివిధానాలను ఖచ్చితంగా పాటించే వారని రాబోయే తరాల వారికి స్ఫూర్తిదాయకం అన్నారు. ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పరి పాలనలో అనేక సంస్కరణలు అమలు చేసారని అన్నారు. ప్రజల వద్దకు పాలన, గ్రామ రెవెన్యూ వ్యవస్థ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, పేదలు పేదరికం నుంచి బయట పడే విధంగా రూ. 2కే కే.జీ. బియ్యం పథకం అమలు చేశారని చెప్పారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. **ఖాజీపేట :** ఎన్‌టిఆర్ జయంతి కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల టిడిపి సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాముల యాదవ్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మిడుతూరు యేసుపాదం, పత్తూరు ఉపసర్పంచ్ ముత్తూరు రమణ, కట్టుబడి రమణ, నాగపట్నం రామసుబ్బయ్య వేర్వేరుగా ఎన్‌టిఆర్‌కు నివాళలర్పించారు. **ముద్దనూరు :** టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ ముకుందరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి నరసింహులు, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** నందమూరి తారక రామారావు కారణజన్ముడు, యుగపురుషుడని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఎన్టీఆర్ జయం తిని పురస్కరించుకుని తులసిరెడ్డి, ఆయన సతీమణి అలివేలమ్మలు ఎన్‌టి ఆర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పీ జయ రామిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ వేర్వేరుగా ఎన్‌టిఆర్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. మిఠా యి లను పంపిణీ చేశారు. టిడిపి మైనార్టీ నాయకుడు పూల అల్లాబకష్, మాజీ ఎంపి టిసి సంటన్న, గొటూరు నాగభూషణం, మహబూబ్ షరీఫ్, లాడెన్, మాజీ దేవస్థానం ఛైర్మన్ కొండయ్య, కృష్ణారెడ్డి, రమణ, టిడిపి నేతలు పాల్గొన్నారు.

మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

ప్రభుత్వం రాయలసీమలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకారం మద్దతు ధర ఇవ్వాలని కడప జిల్లా రైస్ మిల్ ప్రెసిడెంట్ కందుల మునిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ప్రొద్దుటూరు ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చి సన్నబియ్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతంలో కూడా సన్నబియ్యాన్ని రైతులకు బోనస్ ధరను ఇచ్చి కొనుగోలు చేస్తే తిరిగి తాము ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు. గతంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1,965 రైతుల నుండి గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసేదన్నారు. కానీ 2014-15 బిజెపి ప్రభుత్వం కస్టమ్ మోడ్రన్ రైస్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల సన్న బియ్యం రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడం లేదన్నారు. ఎఫ్‌సిఐ విధానంలోనే మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను, రైస్ మిల్ యాజమాన్యాన్ని ఆదుకోవాలని సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌ను కోరారు.ప్రొద్దుటూరు రైస్ మిల్స్ ప్రెసిడెంట్ జి.కొండయ్య, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బారెడ్డి, ఎన్.రవికుమార్, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ భూములకు ఉచిత బోర్లు వేయించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మండలంలో ఉన్న దళిత వ్యవసాయ భూములకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా బోర్లు వేయించాలని ఎస్సీ సెల్ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య కోరారు. ఆ మేరకు బుధవారం వేంపల్లెలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామికి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో దళితులు పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన డికెటి భూములకు ఆన్‌లైన్‌లో వన్ బి ఆండగల్ రావడం లేదని, వాటిపై ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. ఎక్కువగా దళిత వ్యవసాయ భూములు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని అరికట్టాలన్నారు. వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ వాణిజ్య భవనాలు రోడ్డు విస్తరణలో కుదించుకు పోయాయన్నారు. వేం పల్లెలో అంబేద్కర్ భవనం నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. స్పందించిన మంత్రి డొలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అక్కడే ఉన్న తహశీల్దార్ హరినాథ్‌రెడ్డికి అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయిం చాలని ఆదేశించారు. వన్ బి అడగల్, వ్యవసాయ భూములకు బోర్లు విషయం ప్రభుత్వదృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి దళిత నాయకుడు యుగంధర్, అంబేద్కర్ సేవా సమితి నాయకులు ఓబులేసు, తంగేడుపల్లె రాజా, తాళ్లపల్లె ఆంజనేయులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దళిత నాయకులు

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

హెచ్‌ఐవి నియంత్రణపై కళాజాతా

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని బస్టాండ్, మార్కెట్, జనసందోహం ఉన్న ప్రాంతాల్లో బుధవారం హెచ్‌ఐవి(ఎయిడ్స్) నియంత్రణపై కళాజాత నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ-నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు పులివెందుల ప్రాంత ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జానపద కళాకారులచే వీధి నాటక ప్రదర్శనలిచ్చారు. సురక్షితం కాని లైంగిక సంబంధాలు, కలుషిత సూదులు, సిరంజిలు, హెచ్‌ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు, కలుషిత రక్త మార్పిడి ద్వారా.. హెచ్‌ఐవి ఉన్న గర్భిణులు ప్రసవిస్తే వారి పిల్లలకు వస్తుందన్నారు.హెచ్‌ఐవి యాక్టు-2017 హెచ్‌ఐవి చట్టం గురించి వివరించారు. హెచ్‌ఐవి గురించి ఎలాంటి సందేహం ఉన్న 1097 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలను అడగొచ్చని జానపద కళాకారులు వివరించారు. కార్యక్రమం లో ఐసిటీసీ ఎస్‌టిఐ కౌన్సిలర్‌లు వెంకటసుబ్బయ్య, బాదల్‌వల్లి, సిడిఎస్ మేనేజర్ వల్లి, సిబ్బంది, కళాకారులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

దోమకాటు.. ఆరోగ్యానికి చేటు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

దోమకాటు ఆరోగ్యానికి చేటు అని బిదినంచెర్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి అయేష పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బిదినంచెర్లలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలకు దోమల వల్ల వ్యాపించే వ్యాధుల గురించి, వాటి నివారణ చర్యలపై వివరించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే కార్యక్రమం ద్వారా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్ధయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తూకపు మిషన్ల తనిఖీ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అన్ని రేషన్ షాపులకు సంబంధించి తూకపు మిషన్లను బుధవారం తూనికలు, కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ రవీంద్రారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1 నుంచి రేషన్ పంపిణీ షాపుల వద్ద చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా తూకపు యంత్రాలు, ఇ-పాస్ మిషన్లు తనిఖీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. కార్యక్రమంలో డిటి కృష్ణారెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రతి రోజూ యోగా చేయడం వలన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపిడిఒ కుళాయమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో యోగా శిక్షణను ప్రారభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిడిలోకి లోనుకాకుండా ఉండేందుకు ప్రతి రోజూ ఉదయం యోగా చేయాలని సూచించారు. ఉద్యోగులు మానసికంగా, ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ప్రతి రోజూ సమయాన్ని కేటాయించి యోగా చేయాలని కోరారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

రేపు వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఈ నెల 30న స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఓబుల్‌రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, గ్రీన్‌టెక్, డెక్కాన్, యంగ్ ఇండియా, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ తదితర కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులు బయోడేటాతో హాజరు కావాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు.

టిడిపి, వైసిపి నేతల మధ్య ఫ్లెక్సీల వివాదం

- పోలీసులు గట్టి బందోవస్తు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందలలో బుధవారం టిడిపి, వైసిపి నేతల మధ్య ఫ్లెక్సీల వివాదం చోటుచేసుకుంది. మహానాడు సందర్భంగా స్థానిక పార్నపల్లి రోడ్డు, అంబకపల్లి రోడ్డు సర్కిల్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి టిడిపి జెండాలు, తోరణాలు కట్టారు. వైసిపి నాయకులు వాటిని తొలగించారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు మళ్లీ జండాలను, తోరణాలను కట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అసాంఘిక పాల్పడితే చర్యలు తప్పవని డిఎస్‌పి మురళి నాయక్ హెచ్చరించారు. బందోబస్తులో పట్టణ సిఐ వెంకటరమణ, పోలీసులున్నారు.

కవి సమ్మేళనానికి 'జింకా'కు ఆహ్వానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రముఖ కవి, వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యంకు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ జూన్ 8న 500 మంది కవులతో అచలానంద ఆశ్రమంలో జరిగే కవి సమ్మేళనానికి గౌరవ అతిథిగా ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర సరస్వత పరిషత్ ఆధ్వర్యంలో వచ్చే ఏడాది జనవరి నెలలో గుంటూరులో నిర్వహించే మూడవ ప్రపంచ తెలుగు మహాసభల స్ఫూర్తితో కడప జిల్లా తోటపల్లి బ్రహ్మంగారిమఠం వేదికగా సారస్వత సభలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన లేఖను కడప జిల్లా సంచాలకులు రామ్మోహన్ ద్వారా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాశీవరకు వెంకటసుబ్బయ్య, బాలగంగాధర్ తిలక్, పివి రామారావు పాల్గొన్నారు.

'ఇసుక దిన్నెలు ప్రభుత్వానికి సంబంధించినవి'

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని రాజుపాలెం గ్రామంలో ఆర్ఎస్ఆర్‌లో ఇసుక దిబ్బలుగా ఉన్న భూమిలో రైతులు ఎవరు సాగు చేపట్టవద్దని తహశీల్దార్ రమాకుమారి పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో ఇరు వర్గాల రైతులు ఇసుక దిన్నెలకు సంబంధించి గొడవకు దిగారు. ఈ సంఘటనపై స్పందించిన తహశీల్దార్ బుధవారం గ్రామంలో పర్యటించారు. రైతులు ఘర్షణకు దిగిన పొలం పూర్తిగా ప్రభుత్వానికి చెందిన ఇసుకదిన్నెలుగా ఉందన్నారు. రైతుల వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే తీసుకురావాలని, అంత వరకు ఈ భూమిలో ఎవరు సాగు చేపట్టవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శివశంకర్‌రెడ్డి, సర్వేయర్, విఆర్ఒ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకదిన్నెల భూమిని పరిశీలిస్తున్న తహశీల్దార్, సిబ్బంది